మరో అక్రమ సరోగసి రాకెట్ గుట్టు రట్టు

తల్లీ కొడుకులు సహా 8 సరోగేట్ మదర్స్ పోలీసుల అదుపులో..

నవతెలంగాణ-పేట్ బషీరాబాద్

సికింద్రాబాద్ సృష్టి ఫెర్టిలిటీ ఘటన మరవకముందే అలాంటి ఘటనే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పేట్ బషీరాబాద్ పరిధిలో మరొకటి వెలుగుచూసింది. తల్లీ కొడుకు సహా 8 మందిని మేడ్చల్ ఎస్ఓటీ, పేట్‌బషీరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పేట్ బషీరాబాద్‌లోని మేడ్చల్ డీసీపీ కార్యాలయంలో శుక్రవారం మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. పేట్ బషీరాబాద్ పరిధిలో పద్మానగర్‌లో నర్రెదుల లక్ష్మీరెడ్డి అలియాస్ లక్ష్మీ, ఆమె కుమారుడు నర్రెదుల నరేందర్‌రెడ్డి సంతాన లేమితో బాధపడుతున్న దంపతులను లక్ష్యంగా చేసుకొని కొంత కాలంగా వారి ఇంట్లోనే ఆరుగురు సరోగేట్ మదర్స్‌ను పెట్టి వ్యాపారం చేస్తున్నారు. లక్ష్మీరెడ్డి గతంలో ఎగ్ డోనర్, సరోగేట్ మదర్‌గా పనిచేసిన అనుభవంతో మాదాపూర్‌లోని హెగ్డే, లక్స్ ఆస్పత్రులతో సంబంధాలు పెంచుకుని ఈ

వ్యాపారాన్ని సాగించినట్టు వైద్యారోగ్య శాఖ ప్రాథమిక దర్యాప్తులో తేలింది. పిల్లలు లేని మహిళలను వివిధ రాష్ట్రాల నుంచి తీసుకొచ్చి, తన ఇంట్లో ఉంచి సరోగసీ పద్ధతిలో గర్భం దాల్చేలా ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకు జేఎన్టీయూలో కెమికల్ ఇంజినీరింగ్ చదివిన ఆమె కుమారుడు నరేందర్‌రెడ్డి సహకరిస్తున్నాడు. ఇటీవల ఫెర్టిలిటీ కేంద్రాలపై పోలీసులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో పక్కా సమాచారంతో పోలీసులు వారిపై దాడి చేసి 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.6.47 లక్షలు, ల్యాప్‌టాప్, ప్రామిసరీ నోట్లు, బాండ్ పేపర్లు, సిరంజీలు, హెగ్డే హాస్పిటల్ కేస్ షీట్లు, గర్భధారణ మందులు, హార్మోన్ ఇంజెక్షన్లు, 5 స్మార్ట్‌ఫోన్లు, కీప్యాడ్ మొబైల్ స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఎ1 గా ఉన్న నర్రెదుల లక్ష్మీరెడ్డి అలియాస్ లక్ష్మిని గతంలో ఇదే వ్యవహారంలో ముంబయి పోలీసులు పలు సెక్షన్‌ల కింద అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు. తల్లీకొడుకులతోపాటు అరెస్టయిన సరోగేట్ తల్లులు: గోల్కొండ సాయిలీలా (బీదర్- కర్ణాటక), ఏపీకి చెందిన మలగల్ల వెంకట లక్ష్మి (రంపచోడవరం), పి.సునీత (అల్లూరి సీతారామరాజు జిల్లా), సదల సత్యవతి(రంపచోడవరం), పంటాడా అపర్ణ (విజయనగరం జిల్లా), జె.రమణమ్మ(విజయనగరం జిల్లా) ఉన్నారు. ఇందులో ఇద్దరు ప్రస్తుతం గర్భిణులుగా ఉన్నారు. మీడియా సమావేశంలో డీఎంఅండ్‌హెచ్‌ఓ డా.సి. ఉమాగౌరీ తదితరులు పాల్గొన్నారు.

పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే సూచనలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న హెచ్చరించారు. పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఆ జాబితాలో ఆదిలాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కొమ్రంభీమ్ అసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, వరంగల్ జిల్లాలున్నాయి. ఎల్లో హెచ్చరిక జాబితాలో భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ, జగిత్యాల, జనగాం, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, వికారాబాద్, ఖమ్మం, మహబూబాబాద్, పెద్దపల్లి జిల్లాలున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వచ్చే 48 గంటల పాటు ఆకాశం మేఘావృతమై ఉంటుంది. తేలికపాటి నుంచి మోస్తరు వాన పడొచ్చు. గాలులు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయి. శుక్రవారం ఉదయం 8:30 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు రాష్ట్రంలో 150 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. మెదక్ జిల్లా నర్సాపూర్‌లో అత్యధికంగా 5.9 సెంటీమీటర్ల వర్షం కురిసింది.

పోరాట యోధుల స్ఫూర్తిని కొనసాగిద్దాం

- **ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి**

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

స్వాతంత్ర్య పోరాట యోధుల స్ఫూర్తిని కొనసాగించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. శుక్రవారం 79వ పంద్రాగస్టు వేడుకల సందర్భంగా హైదరాబాద్‌లోని ఐద్వా రాష్ట్ర కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్. అరుణజ్యోతి అధ్యక్షతన జరిగిన సభలో లక్ష్మి మాట్లాడుతూ నాడు కుల, మతాలకతీతంగా స్వాతంత్ర్యం కోసం పోరాడారని గుర్తు చేశారు. ఎందరో వీరుల త్యాగాలతో స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నామని తెలిపారు. ఇన్నేండ్ల పరిపాలనలో మహిళల పరిస్థితి మెరుగుపడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అసమానతలు, వివక్ష కొనసాగుతున్నాయని

పేర్కొన్నారు. దాడులు దౌర్జన్యాలు జరగుతూనే ఉన్నాయన్నారు. వీటికి వ్యతిరేకంగా, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో హక్కుల సాధన కోసం ఐక్యంగా నిలబడుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి కెఎన్ ఆశలత, ఉపాధ్యక్షురాలు శశికళ, రాష్ట్ర నాయకురాలు లక్ష్మమ్మ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎండీసీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారతదేశంలో అతిపెద్ద ఇనుప ఖనిజం ఉత్పత్తిదారు అయిన నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండీసీ) హైదరాబాద్‌లోని మసాబ్‌ట్యాంక్‌లో గల తన కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించింది సంస్థ సీఎండీ అమితవ ముఖర్జీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2030 నాటికి 100 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని సాధించేందుకు ప్రణాళికతో ముందుకు పోతున్నదని

పేర్కొన్నారు. సంస్థ వృద్ధికి ఉద్యోగులు చిత్తశుద్ధితో పని చేయాలని ఆయన కోరారు. 'నయా భారత్' థీమ్‌ను ప్రతిబింబిస్తూ ఈ సందర్భంగా ఉద్యోగులు ఆపరేషన్ సిందూర్‌కు నివాళులర్పించాయి, అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో ఉత్తీర్ణులైన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్ వినయ్ కుమార్, ప్రొడక్షన్ డైరెక్టర్ జోయ్‌దీప్ దాస్‌గుప్తా, హెచ్ఆర్ డైరెక్టర్ ప్రియదర్శిని గడ్డం, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కాజీపేట రైలు తయారీ యూనిట్ వేగంగా అభివృద్ధి

- **స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో దక్షిణ మధ్య రైల్వే జీఎం శ్రీవాస్తవ**

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ (జీఎం) సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ఎగరవేశారు. ఆర్పీఎఫ్ బృందంతో గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జోన్ పనితీరు, అత్యుత్తమ విజయాలను వివరించారు. ఏప్రిల్ నుంచి జులై వరకు రూ.6,960 కోట్ల స్థూల ఆదాయాన్ని నమోదు చేశామని చెప్పారు. గతేడాది ఇదే కాలంలో రూ.6,894 కోట్లను సాధించామని అన్నారు. రవాణా లోడింగ్‌లో మునుపెన్నడూ లేని విధంగా 49 మిలియన్ టన్నుల రికార్డు స్థాయిని నమోదు చేసిందన్నారు. సరుకు రవాణా ఆదాయం రూ.4,601 కోట్లు కాగా, 96 మిలియన్ల ప్రయాణికులను గమ్య స్థానాలకు చేర్చి ప్రయాణికుల

విభాగంలో రూ.1,990 కోట్ల ఆదాయం నమోదు చేశామని వివరించారు. డబ్లింగ్, ట్రిప్లింగ్ ప్రాజెక్టులైన కాజీపేట-విజయవాడ-గూడూరు-బల్హర్షా, విజయవాడ-గూడూరు ట్రిప్లింగ్ ప్రాజెక్టులను ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి పూర్తి చేస్తామన్నారు. కాజీపేట రైలు తయారీ యూనిట్ వేగంగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి పూర్తవుతుందన్నారు. వచ్చే ఏడాది చివరి నాటికి ఉత్పత్తి ప్రారంభమయ్యే అవకాశముందని అన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాశ్, ఇన్‌స్పెక్టర్ కమ్ ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ అరోమాసింగ్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

'ఎస్ఎల్‌టీఏటీఎస్' రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలు

- **విద్యార్థులకు రూ.లక్ష బహుమతులు**
- **పేర్ల నమోదుకు చివరి తేది సెప్టెంబర్ 18**

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ తెలంగాణ రాష్ట్రం (ఎస్ఎల్‌టీఏటీఎస్) ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి వ్యాస రచన పోటీలు జరగనున్నాయి. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కర్రెం గౌరీశంకర్‌రావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థులకు రూ.లక్ష బహుమతులను అందజేయనున్నట్టు ప్రకటించారు. తెలంగాణ సాహితీ దిగ్గజాల యాదిలో విద్యార్థులను ప్రోత్సహిద్దాం, భాషామతల్లి రుణం తీర్చుకుందామని తెలిపారు. పాఠశాల స్థాయిలో ఉత్తమ 50 వ్యాసాలను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని వివరించారు. జిల్లాస్థాయిలో ఆ విద్యార్థులు ప్రత్యక్షంగా పాల్గొనాలని తెలిపారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తొలి ఐదుగురు విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తారని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి విజేతలు పది మందికి ఒక్కొక్కరికీ రూ.రెండు వేలు, జిల్లాస్థాయి విజేతలు ఐదుగురికి ఒక్కొక్కరికీ రూ.500 నగదు, జ్ఞాపిక, శాలువ, ప్రశంసాపత్రం ఇస్తామని వివరించారు. పాఠశాల, జిల్లా స్థాయిలో పాల్గొన్న అందరికీ ప్రశంసాపత్రం ఇస్తామని తెలిపారు. విద్యార్థులు పేర్ల నమోదుకు చివరి తేది వచ్చేనెల 18 వరకు ఉందని పేర్కొన్నారు. అక్టోబర్ 12న పాఠశాలస్థాయి, జిల్లాస్థాయి ప్రత్యక్ష పోటీ నవంబర్ నాలుగు లేదా ఐదున, రాష్ట్రస్థాయివ్యాస రచన పోటీ అదేనెల ఎనిమిది, 11 లేదా 12న ఒక రోజు నిర్వహిస్తామని వివరించారు. విద్యార్థుల పేర్ల నమోదు కోసం జిల్లా వారీగా గూగుల్ ఫామ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇతర వివరాల కోసం 8008791827, 9440236467 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

TMT (INDIA) LIMITED

CIN: L99999TG1976PLC002002
Registered Office: A-28, 2nd Floor, Journalist Colony, Road No.70, Jubilee Hills, Hyderabad, TG- 500033 IN Tel:040-23204088, E-mail:cstmtindia@gmail.com
Website: www.tmtindia.in

30 జూన్, 2025తో ముగిసిన త్రైమాసికం కొరకు అడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం (రూ.లక్షల్లో)

క్ర.సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.06.2025 అడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.06.2024 అడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2025 అడిట్‌చేసినవి
1	ఆపరేషన్‌ల నుండి పూర్తి ఆదాయం	0.00	0.00	0.00
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటలం తరువాత)	(7.70)	(7.25)	(30.57)
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు అసాధారణ ఐటలం తరువాత)	(7.70)	(7.25)	(45.98)
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు అసాధారణ ఐటలంకు తరువాత)	(7.70)	(7.25)	(45.98)
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(6.02)	(3.16)	(39.09)
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం ఈక్విటీ వాటాలకు రూ.10/- చొప్పున	495.38	495.38	495.38
7	రిజర్వులు (రివ్యాల్యువేషన్ రిజర్వులు మినహాయించి)			
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్‌ల కొరకు)			
	1. బేసిక్:	(0.16)	(0.15)	(0.93)
	2. డైల్యూటెడ్:	(0.16)	(0.15)	(0.93)

గమనికలు: 30.06.2025తో త్రైమాసికం మరియు సంవత్సరానికి సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్33 క్రింద బిఎస్ఇ లిమిటెడ్‌తో దాఖలుచేసిన ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. సదరు త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లు: www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.tmtindia.com పై అందుబాటులో ఉంటాయి.

FOR TMT (INDIA) LIMITED
సం/- టిజి వీర ప్రసాద్
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 01557951
ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-08-2025

VIMALANADA COOPERATIVE HOUSING SOCIETY LTD
TAB-153,DILSUKHNAGAR,SAROORNAGAR,RR,DIST.

GENERAL BODY MEETING NOTICE

All the members of the Vimalananda Cooperative Housing Society Ltd., RegdNo.TB-153,Dilsukhnagar, Saroornagar, Ranga Reddy District are informed that General Body meeting is being held on **31-08-2025 at 11:00 AM at Balamrai welfare Society, Adjacent to Pahadi Hanuman Temple Complex, Mahendra Hills,East Maredpally, Secundrabad - 500026** to discuss the following Topics ;

1. To place the Inquiry Report conducted U/s 51 of TCS Act, 1964 along with findings of the District Cooperative Officer, Ranga Reddy District.
2. To discuss about the Bifurcation of the society.
3. Any other matter with permission of chair.

Therefore all members of the society are requested to attend the meeting without fail.

K.SRINIVASULU (9248684770)
Senior Inspector/OPIC,
Vimalananda CHS Ltd- Tab 153.
Dated:14/08/2025

ADITYA ISPAT LIMITED

www.adityaispat.com,email:info@adityaispat.com CIN:L27109TG1990PLC012099
Plot No: 20 Phse V, IDA, Jeedimetla, Hyderabad - 500055
Phone: +914023773675, Fax: +914023746169

30 జూన్, 2025తో ముగిసిన త్రైమాసికం కొరకు లాభ నష్టాల యొక్క ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ నివేదిక (రూ.లక్షల్లో)

క్ర.సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.06.2025 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.03.2025 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 30.06.2026 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2025 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	653.39	818.79	1069.49	4768.59
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/నష్టం (పన్ను మరియు మినహాయింపుగల ఐటెంలకు ముందు)	(98.43)	(135.76)	(67.54)	(142.30)
3	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/నష్టం (మినహాయింపుగల ఐటెంల తరువాత)	(98.43)	(57.18)	(53.68)	(78.34)
4	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(94.35)	(53.57)	(53.68)	(74.73)
5	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం	535	535	535	535
6	(ముఖ విలువ రూ.10/- చొప్పున) రిజర్వులు (గత సంవత్సరపు ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివ్యాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి)	F.V.Rs.10/- -	F.V.Rs.10/- -	F.V.Rs.10/- -	F.V.Rs.10/- 245.12
7	వాటా ఒక్కింటికి రాబడి (ఇపిఎస్) (ఎఫ్‌వి రూ.10/- చొప్పున) (వార్షికం కానిది) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) బేసిక్ వాటా ఒక్కింటికి రూ.లలో	(1.76)	(1.07)	(1.00)	(1.46)
	డైల్యూటెడ్ వాటా ఒక్కింటికి రూ.లలో	(1.76)	(1.07)	(1.00)	(1.46)

గమనికలు:
1) పై ఆడిట్‌చేయని ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14 ఆగష్టు, 2025న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. పై ఆర్థిక ఫలితాల యొక్క పరిమిత సమీక్షను కంపెనీ యొక్క చట్టబద్ధ ఆడిటర్లు నిర్వహించారు.
2) దాని ప్రకారం అవసరమైనచోట ప్రస్తుత కాలవ్యవధి వర్గీకరణను పోల్చుటకు గత కాలవ్యవధి/ సంవత్సరపు అంకెలు రీ-గ్రూప్/ రీఅరెంజ్ చేయబడినవి.
3) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలుచేసిన 30.06.2025తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆర్థిక ఫలితాలు యొక్క వివరణాత్మక ఫార్మేట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. ముగిసిన సదరు త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్: www.bseindia.com పై మరియు అవీ కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.adityaispat.com పై కూడా అందుబాటులో ఉంటాయి. ఈ సమాచారాన్ని దిగువ ఇచ్చిన క్విక్ రెస్పాన్స్ కోడ్ (క్యూఆర్) స్కానింగ్‌చేయుట ద్వారా పొందవచ్చును.

For ADITYA ISPAT LIMITED
సం/-
(ఆదిత్య చవాన్)
మేనేజింగ్ డైరెక్టర్
DIN 10349309
ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-08-2025

RAMINFO LIMITED

IDEATE · COLLABORATE · DELIVER
CIN: L72200TG1994PLC017598
Regd. Off: Unit No. 1609, 16th Floor, Orbit, Plot No. 30C, Sy. No. 83/1, Hyderabad Knowledge City, TSIIC, Madhapur, Shaikpet, Hyderabad, Telangana-500081, Telangana, India
Email: cs@raminfo.com, Website: www.raminfo.com

ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీల చట్టం,2013లోని నిబంధనలకు అనుగుణంగా మరియు దీనితో పాటుగా రూపొందించబడిన రూల్స్ ప్రకారం మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారి ద్వారా జారీ చేయబడిన (ఎంసిఎ) సర్క్యులర్స్ మరిఅయు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్‌ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబి) ద్వారా జారీ చేయబడిన సర్క్యులర్స్ ప్రకారం కంపెనీ యొక్క వార్షిక సర్వసభ్య సమావేశాలు ("ఏజిఎంస్") వీడియో కాన్ఫెరెన్సింగ్ (విసి)/ ఇతర దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా (ఓఎవిఎం) నిర్వహించుకునేందుకు అనుమతించబడింది మరియు ఏజిఎం నోటీసు మరియు వార్షిక నివేదికను ఎలక్ట్రానిక్ రూపంలో డిస్ప్లే చేయబడును, కంపెనీ యొక్క 31వ వార్షిక సర్వసభ్య సమావేశం బుధవారం, 17,సెప్టెంబర్,2025 తేదీన పైన పేర్కొన్న ఎంసిఎ మరియు సెబి సర్క్యులర్స్‌కు అనుగుణంగా విసి ద్వారా నిర్వహించబడును.

పైన పేర్కొన్న ఉద్దేశం నిమిత్తం, ఏజిఎం నోటీసు మరియు వార్షిక నివేదికను ఎలక్ట్రానిక్ రూపంలో ఎవరైతే వారి యొక్క ఇ-మెయిల్ చిరునామాలను సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద నమోదు చేసుకునొని ఉన్నారో వారందరికీ ఎంసిఎ మరియు సెబి సర్క్యులర్స్‌కు సమ్మతిగా పంపించబడుతుంది.

ఈవిషయంలో సభ్యులు ఎవరైతే వారి యొక్క ఇ-మెయిల్ చిరునామాలను అన్ని రకాల కమ్యూనికేషన్స్‌కు సంబంధించి సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద నమోదు చేసుకోలేదో వారంతా వారి యొక్క సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద రిజిస్టర్ చేసుకోవాలి/ అప్డేట్ చేసుకోవాల్సిందిగా కోరడమైనది. ఏజిఎం నోటీసు మరియు వార్షిక నివేదిక కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.raminfo.com వద్ద అందుబాటులో ఉన్నది. దీనికి సంబంధించిన సమచారం స్టాక్ ఎక్స్ఛేంజెస్ యొక్క వెబ్‌సైట్ వద్ద అనగా బిఎస్ఇ వెబ్‌సైట్ www.bseindia.com లో కూడా అందుబాటులో ఉన్నది.

కంపెనీ వారు రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటింగ్ నమోదు చేసేందుకు మరియు సమావేశం కొనసాగుతున్న సమయంలో ఇ-ఓటింగ్ ద్వారా ఓటు నమోదు చేసేందుకు అనుమతించబడుతుంది. సభ్యులు ఎవరైతే వారి యొక్క ఇ-మెయిల్ చిరునామాలను సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద నమోదు చేసుకోలేదో వారంతా రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటు నమోదు చేయవచ్చును లేదా సమావేశం కొనసాగుతున్న సమయంలో ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటు నమోదు చేయవచ్చును. దీనికి సంబంధించిన విధానం ఏజిఎం నోటీసులో స్పష్టంగా పేర్కొనబడింది.

కెవైసి అప్డేట్ మరియు భౌతిక వాటాలను డీమాట్ మోడ్‌కు మార్చుడం

వాటాదారులు ఎవరైతే వారి యొక్క వాటాలను భౌతిక రూపంలో కలిగి ఉన్నారో వారంతా వారి యొక్క కెవైసిని అప్డేట్ చేసుకోవాలి మరియు వారి యొక్క ఫిజికల్ షేర్ సర్టిఫికేట్లను డీమటీరియలైజ్ రూపంలోకి (ఎలక్ట్రానిక్ రూపం) మార్చుకోవాల్సి ఉంటుంది. వాటాదారులందరికీ అభ్యర్థించునది ఏమనగా వారంతా వారి యొక్క డివిడెండ్ మొత్తాన్ని క్లయిమ్ చేసుకోవాలి, లేకుంటే ఆ మొత్తం ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ (ఐఇపిఎఫ్ఎ)కు వాటాలతో పాటుగా ఏడేండ్ల గడువు ముగిసిన తర్వాత కాలానుగుణంగా బదిలీ చేయడతుంది.

రామ్‌ఇన్ఫో లిమిటెడ్ కొరకు
సం/-
కె.కిరణ్ కుమార్ రెడ్డి
కంపెనీ సెక్రెటరీ& కాంప్లియన్స్ ఆఫీసర్
ప్రదేశం : హైదరాబాద్
తేది:14, ఆగస్టు, 2025

SOLANA BIOFUELS LIMITED (Formerly Southern Online Bio Technologies Limited)

(CIN: L72900TG1998PLC030463)
Regd Office: A3, 3rd Floor, Office Block Samrat Complex, Saifabad, Hyderabad-500 004, Telangana, India. Phone : +91 40 2324 1999, +91 40 4434 1999, Fax : +91 40 2324 1444, E-Mail: info@sol.net.in
Corporate Office : Flat No. 602, 6th Floor, Swarna Jayanthi Complex, Beside Maitrivanam, Ameerpet, Hyderabad, 500038, Telangana, India. Phone: 040-23746600

Extract of Unaudited Financial Results for the Quarter ended 30th June, 2025 (Amount in ₹Lakhs)

Particulars	Standalone Quarter Ended 30.06.2025 (Unaudited)	Quarter Ended 30.06.2024 (Unaudited)	Quarter Ended 31.03.2025 (Audited)
Total Income from Operations	2,939.68	4,644.98	2,467.31
Net Profit / (Loss) for the period (Before Tax, Exceptional and/or extraordinary items)	(401.09)	(53.65)	80.43
Net Profit / (Loss) for the period before tax (After Exceptional and/or extraordinary items)	(401.09)	(53.65)	80.43
Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or extraordinary items)	(401.09)	(40.15)	80.43
Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	(401.09)	(40.15)	80.24
Paid up Equity Share Capital	4,500.00	4,500.00	4,500.00
Reserves (excluding Revaluation Reserve)	(1,241.22)	(767.62)	(840.13)
Net worth	3,258.78	3,732.38	3,659.87
Earnings Per Share (of ₹10/- each) (for continuing and discontinued operations)			
Basic (₹)	(0.89)	(0.09)	0.18
Diluted (₹)	(0.89)	(0.09)	0.18

Note: The above is an extract of the detailed format of Quarterly / Annual Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the LODR Regulations. The Full format of the Quarterly / Annual Financial Results are available on the websites of the BSE Ltd (www.bseindia.com) and the Company. (www.sol.net.in)

Solana Biofuels Limited
(Formerly Southern Online Bio Technologies Limited)
Sd/-
Dr Devaiah Pagidipati
Chairman & Managing Director (DIN: 05147621)
Date: August 14, 2025
Place: Hyderabad

ADROIT INFOTECH LIMITED

(CIN:L72300TG1990PLC011129)
REGISTERED OFFICE: Plot No.7A, Road No.12, MLA Colony, Banjara Hills, Hyderabad -500034, Tel: +91-40-2355 2284/85/86 ,Fax : +91-40-2355 2283 , E-Mail: cs@adroitinfotech.com, website: www.adroitinfotech.com

ప్రకటన

35వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం), పుస్తక ముగింపు మరియు ఇ-ఓటింగ్ సమాచార ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా వార్షిక సర్వసభ్య సమావేశం నోటీసులో పేర్కొన్న వ్యాపార నిర్వహణకు **మెసర్స్ అడ్రాయిట్ ఇన్ఫోటెక్ లిమిటెడ్** యొక్క వాటాదారుల 35వ ఏజిఎం **మంగళవారం, 09 సెప్టెంబర్, 2025న ఉ.09.00గంటలకు** ఐఎస్డీకి వీడియో కాన్ఫరెన్సింగ్ ("వీసి")/ఇతర ఆడియో-విజువల్ మీన్స్ ("ఓఎవిఎం") ద్